క్లుప్తంగా

నేడు రూ.3 వేలు పింఛన్ పంపిణీ

నరసాపురం: వైఎస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉదయం 9 గంటలకు కాటన్‌పార్కు వద్ద నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. ఈనెల నుంచి ప్రభుత్వం లబ్ధిదారులకు పింఛన్‌ను రూ.3 వేలకు పెంచి ఇస్తుందని చెప్పారు. పట్టణంలోని 31 వార్డులకు సంబంధించి పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని కాటన్‌పార్కులో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభిస్తారని చెప్పారు.

వృద్ధులు, వితంతువులకు సత్కారం



ఇలపర్రులో వృద్ధులు, వితంతువులకు సత్కారం

పెనుగొండ: ప్రతి ఒక్కరూ పెద్దలను గౌరవిస్తూ సన్మార్గంలో ముందుకు సాగుతూ క్రీస్తుపై నమ్మకం ఉంచాలని సంఘ సీఆర్ పెదపాటి మదన్‌కుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాత్రి ఇలపర్రులోని సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిలో వృద్ధులను, వితంతవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్త్రీల సమాజం, సండే స్కూలు బాల బాలికలు, యూత్ సభ్యులు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

ఇంజినీర్స్ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియర్ ఇంజినీర్స్ డైరీని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆవిష్కరించారు. అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ అయ్యప్ప, జిల్లా అధ్యక్షుడు రాజేష్, అసోసియేట్ అధ్యక్షుడు సురేష్, జనరల్ సెక్రటరీ సాయిరాం, ఉమెన్ సెక్రటరీ రమ్య, వైస్ ప్రెసిడెంట్ శివకుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి స్వాతి, కిరణ్, టెక్నికల్ సెక్రటరీ భోగరాజు, వెన్నెలరాణి, జాయింట్ సెక్రటరీ హేమంత్‌సాయి, శుభాకర్, ట్రెజరర్ రూపేష్, దుర్గసాయి, వీవీ సత్యనారాయణ, మండల కార్యవర్గ సభ్యుల సమక్షంలో డైరీని విడుదల చేశారు.

బాలోత్సవంలో విజేతలకు బహుమతులు

భీమవరం: భీమవరంలో నిర్వహించిన బాలోత్సవంలో విద్యా, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్లు నిర్వాహకుడు ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. బాలోత్సవంలో భీమవరం పట్టణంతో పాటు భీమవరం, వీరవాసరం, ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల్లోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు చెందిన 1,500 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. వీరిలో విజేతలైన 220 మందికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. బాలోత్సవం నిర్వహణకు 100 వలంటీర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని ప్రసాదరాజు వివరించారు.

ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు

పాలకోడేరు: ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో రెండో దఫాగా నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష (జేఏఎస్) క్యాంపు సమర్థవంతంగా నిర్వహించాలని జాస్–2 రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. పాలకోడేరులో బుధవారం నిర్వహించే జాస్–2 క్యాంప్ ఏర్పాట్లను సోమవారం రాత్రి ఆమె పరిశీలించారు. విజయలక్ష్మి, డీఎంహెచ్‌ఓ మహేశ్వరరావులు పాలకోడేరు పీహెచ్‌సీ డాక్టర్ రంగనాయుడు, సీహెచ్‌వీ సత్యనారాయణ, సూపర్‌వైజర్ శంకర్, వైద్య సిబ్బందికి జాస్–2 నిర్వహణపై అవగాహన కల్పించారు.

అన్న, వస్త్రదానం



చెరుకువాడలో వస్త్రదానం చేస్తున్న సర్పంచ్ సాంబశివరావు, దాత బాబూరావు

ఉండి: ఉండి మండలం చెరుకువాడలో దాత కొండవేటి బాబూరావు ఆర్థిక సాయంతో 200 మంది వృద్ధులకు వస్త్ర, అన్నదానం చేశారు. న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, గ్రామ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు (శివయ్య) ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. కొత్త సంవత్సరంలో పది మందికి మంచి చేయాలని కృతనిశ్చయంతో దాత బాబూరావు ముందుకు రావడం సంతోషమని పేర్కొన్నారు. ప్రపంచమంతా సంతోషంగా ఉండే కొత్త ఏట వృద్ధులు, నిరుపేదలకు వస్త్ర, అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

నరసాపురం: నూతన సంవత్సరం ప్రజల అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని గోదావరి రేవు వద్ద ఉన్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముదునూరి ఉదయం నుంచి ఉత్సాహంగా పాల్గొన్నారు. నియోజకవర్గం నలు మూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, వ్యాపార, విద్యాసంస్థల ప్రముఖులు, కార్మికులు ముదునూరి నివాసానికి చేరుకుని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. మున్సిపల్ కౌన్సిలరు, సర్పంచ్‌లు, ఇతర స్థానిక సంస్థల ప్రతినిధులు ముదునూరిని కలిసిన వారిలో ఉన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు చైర్‌పర్సన్ వెంకటరమణ, జయరాజుకు శుభాకాంక్షలు చెప్పారు.

ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు సమక్షంలో వేడుకలు

పెనుమంట్ర: పెనుమంట్ర మండలంలోని స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు సోమవారం పెద్ద ఎత్తున పోడూరు మండలంలోని తూర్పుపాలెంలోని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీ రంగనాథరాజు క్యాంపు కార్యాలయానికి తరలి వెళ్లి నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు.మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించి ప్రజాప్రతినిధులకు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు కర్రి గౌరీ సుభాషిణి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వాసంశెట్టి కిరణ్, వీధి అనిత ప్రవీణ్ వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గూడూరు దేవేంద్రుడు, మహిళా మండల మహిళా అధ్యక్షురాలు కర్రి అనురాధ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్ర రవికుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు దొంగ దుర్గాప్రసాద్, మండల యువజన విభాగ అధ్యక్షుడు కొవ్వూరి నాగరాజా మోహన్‌రెడ్డి, మండల వ్యవసాయ సేవా సంఘం చైర్మన్ కొవ్వూరు చెన్నారెడ్డి, మండల సర్పంచ్ చాంబర్ అధ్యక్షుడు తమనంపూడి వీర్రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ పెద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పోడూరు: జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజును సోమవారం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఎంపీడీఓ డి.సుహాసిని, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, నాయకులు కలిదిండి గణపతిరాజు, పేద్ర భక్తాంజనేయులు, కొట్టు నాని, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు జెడ్పీటీసీ సభ్యుడు పెద్దిరాజుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



నరసాపురం: ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు



పెనుమంట్ర: తూర్పుపాలెంలో వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి తదితరులు



నరసాపురం: మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి వెంకటరమణతో నాయకులు



పోడూరు: జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజుతో ఐకేపీ సిబ్బంది



పాలకొల్లు అర్బన్: చెల్లెం ఆనందప్రకాష్‌తో వైఎస్సార్ సీపీ నేతలు

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సంబరాలు

పాలకొల్లు అర్బన్: నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు పట్టణ, మండల, యలమంచిలి, పోడూరు మండలాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు గుడాల గోపికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీలు గుంటూరు పెద్దిరాజు, నడపన గోవిందరాజుల నాయుడు, ఎంపీపీలు చిట్టూరి కనకలక్ష్మి, రావూరి వెంకటరమణ (బుజ్జి), సబ్బితి సుమంగళి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు విప్పర్తి ప్రభాకరరావు, చందక సత్తిబాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్ బాబు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మద్దా చంద్రకళ, రాష్ట్ర మహిళా విభాగం సహాయ కార్యదర్శి కర్రా జయసరిత, పలువురు మహిళా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, వైఎస్సార్ సీపీ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

మహిళలకు ఆర్థిక సాయం అందజేత

పెనుగొండ: తూర్పుపాలెంలోని మహిళలకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, చీరలను పంపిణీ చేశారు. సోమవారం నూతన సంవత్సర వేడుకల అనంతరం తొమ్మిది మంది మహిళలకు నగదు సహాయం అందించి, చీరలు పంపిణీ చేశారు. వీరితో పాటు వందలాది మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్లు చిల్లే లావణ్య, వెలగల వెంకటరమణ, ఎంపీపీలు కర్రి నారాయణ రెడ్డి, పూతినీడి వెంకటేశ్వరరావు, ఎస్. సుమంగళి, జెడ్పీటీసీలు గుంటూరి పెద్దిరాజు, పోడూరి గోవర్ధన, కర్రి గౌరిసుభాషిణి, సుంకర సీతారామ్, దండు పద్మావతి, వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, పి.రామచంద్రరావు, మామిడిశెట్టి కృష్ణవేణి, బొక్కా అరుణలు, నల్లిమిల్లి బాబిరెడ్డి, గూడూరు దేవేంద్రుడు, పిల్లిన నాగన్న, జక్కంశెట్టి చంటి పాల్గొన్నారు.

పేదల బతుకుల్లో వెలుగు నింపుతున్న సీఎం జగన్



తూర్పుపాలెంలో గజమాలతో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు సత్కారం



తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ఆత్మీయ విందు

- తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు
- 15 వేల మంది పార్టీ శ్రేణులకు ఆత్మీయ విందు

పెనుగొండ: పేదల జీవితాల్లో సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని, రాబోయే రోజుల్లో మరింత సంక్షేమాన్ని అందించనున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆచంట నియోజకవర్గం తూర్పుపాలెంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోనే కాకుండా, జిల్లా నలుమూలల నుంచి అధికారులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తూర్పుపాలెంకు తరలివచ్చి మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు పూల బొకేలు, మెమెంటోలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు 15 వేల మంది వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు ఆత్మీయ విందు ఏర్పాటు చేసారు. నియోజకవర్గం నలుమూలల నుంచి కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వచ్చారు. ఆత్మీయ విందుతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది.

జూదరుల అరెస్ట్

ఉండి: ఉండి కోంథ్రోతు పేట రైల్వే ట్రాక్ సమీపంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు సోమవారం తెలిపారు. రూ.4,290 నగదు, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఏఎస్సై ఎ.సూర్యనారాయణ పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భీమవరం: తమ సమస్యలను పరిష్కారించాలని భీమవరంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమం సోమవారం 7వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చెవులో పువ్వులు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు బి.వాసుదేవరావు, జి.నాని, ఎం.రాజు, ధనలక్ష్మి, బంగారు మరియమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

మొగల్తూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రసాద్ కోరారు. సోమవారం మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆయన డాక్టర్లు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం మండలంలోని రామన్నపాలెంలో ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన డాక్టర్లు పాల్గొంటున్నారని, రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం ఆరోగ్య శ్రీ ఆసుపత్రులకు తరలించి చికత్స అందిస్తారన్నారు. అనంతరం స్థానిక ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది మండలంలోని ముత్యాలపల్లి, మోడి గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్లు ఒ దినేష్, లక్ష్మీపార్వతి, సిబ్బంది రూతుకృప, నీలిమ, రమేష్ రెడ్డి, ఏఎస్ఎస్ఎన్ మూర్తి, సత్యవతి, బెజవాడ శ్రీనివాస్, సావిత్రి, విజయలక్ష్మి పాల్గొన్నారు.



మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లలో సమావేశమైన డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రసాద్

కొత్త ఏడాదిలో కిటకిటలాడిన శివాలయాలు

మొగల్తూరు: నూతన సంవత్సరం సోమవారంతో ప్రారంభం కావడంతో మండలంలో శైవ క్షేత్రాలన్నీ భక్తులు, భవానీలు, అయ్యప్పలతో కిటకిటలాడాయి. మొగల్తూరులోని పురాతన పార్వతీ విశ్వేశ్వర స్వామి ఆలయం, వనలమల్లికార్జున స్వామి ఆలయం, పేరుపాలెంలోని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం, కాళీపట్నంలోని కాళికేశ్వర స్వామి ఆలయం, ముత్యాలపల్లిలోని భువనేశ్వరీ సమేత శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీశైలం తరువాత శివలింగాన్ని తాకి పూజలు చేసుకునే అవకాశం ఉండటంతో భక్తులు వేకువజాము నుంచి ఆలయాలకు పోటెత్తారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



మొగల్తూరు వనమల్లికార్జున స్వామి ఆలయంలో శివలింగాన్ని దర్శించుకుంటున్న భవానీలు

అయోధ్య అక్షింతల పంపిణీ



అయోధ్య శ్రీరాముని అక్షింతలపంపిణీ చేస్తున్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు అయోధ్య అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ సభ్యురాలు టి సునీత అన్నారు. సోమవారం స్థానిక సుబ్బారాయుడు గుడి సెంటర్ వద్ద శ్రీ వల్లీదేవ సేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో శ్రీరాముని అక్షింతలను ఇంటింటికీ వెళ్లి భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కొద్ది రోజులుగా ఆయా వార్డు ఆలయాల్లో ఏర్పాటుచేసిన శ్రీరాముని అక్షింతలను చిన్న చిన్న పొట్లాలుగా ఏర్పాటు చేశారన్నారు. సోమవారం ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి స్వామివారి అక్షింతలు, ఆలయ నమూనా ఫొటో, రామ మందిరం వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, శ్రీరామ భక్తులు, హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

యలమంచిలి: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ ప్రాణప్రతిష్ఠ అక్షింతలు పంపిణీ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. హైందవ సభ్యులంతా సంప్రదాయ దుస్తులు ధరించి విజయ మహామంత్రం పఠిస్తూ గడప గడపకు వెళ్లి అక్షింతలతో పాటు, అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర ఫొటో, ఆహ్వాన పత్రం అందజేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి మహిళలకు ముందుగా బొట్టు పెట్టి అనంతరం అక్షింతలు, రామాలయ ఫొటో, ఆహ్వానపత్రం అందజేశారు. అక్షింతలను పూజా మందిరంలో ఉంచి 22న అయోధ్యలో రామప్రతిష్ఠ జరిగే వరకు శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ విజయ మహామంత్రం పఠించాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ మన్నే కుమారస్వామి కోరారు. 22న అయోధ్యలో రామ ప్రతిష్ఠ పూర్తయిన తరువాత శిరస్సున ధరించాలన్నారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు మన ఇంట్లో బియ్యం, ఆవు నెయ్యి, పసుపుతో వృద్ధి చేసుకుని నిల్వ చేసుకోవచ్చునని ఆయన చెప్పారు. అలా నిల్వ చేసుకున్న అక్షింతలను ఇళ్లలో శుభకార్యాలు జరిగిన సమయంలో వినియోగించుకోవచ్చునని వివరించారు. 22వ తేదీన సాయంత్రం హిందువులంతా తమ ఇళ్ల ముందు ఐదు అంతకన్నా ఎక్కువ దీపాలు వెలిగించి పూజలు చేయాలని ఆయన కోరారు.

పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్ ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం

తాడేపల్లిగూడెం (టీటీసీ): ఏపీ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఆదేశాల మేరకు పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్స్ ఆన్‌లైన్ ప్రక్రియ సోమవారం సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ భవనంలో ప్రారంభించారు. సబ్ ట్రెజరీ ఆఫీసర్ పి.జయదత్తేశ్వరరావుకు పెన్షనర్స్ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఎస్టీఓ బి.హరికుమార్ ఆన్‌లైన్ ప్రక్రియను ప్రారంభించారు. జయదత్తేశ్వరరావు మాట్లాడుతూ జనవరి నుంచి ఫిబ్రవరి నెలాఖరులోగా పెన్షనర్స్ తప్పని సరిగా ప్రమాణ పత్రాలు అందజేయాలన్నారు. అసోసియేట్ అధ్యక్షుడు కె.బాలకృష్ణ, కోశాధికారి ఎండీ ముస్తాఫా, దాసం నాగేశ్వరరావు, వీకే వీరారావు, ఎం.అర్జునరావు, కె.సూరెడ్డి, విశ్వంరాజు, గరికపాటి సుబ్రహ్మణ్య శర్మ, పెన్షనర్స్ పాల్గొన్నారు.

కిటకిటలాడిన ఆలయాలు

తాడేపల్లిగూడెం (టీటీసీ): నూత న సంవత్సరం ఆరంభం సందర్భంగా సోమ వారం ఉదయం నుంచి ఆలయా లు భక్తులతో కిటకిటలాడా యి. బలుసుల మ్మ అమ్మవారి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. వాసవి అమ్మవారు ఆలయం, పాతూరు నరసింహస్వామి ఆలయం, హౌసింగ్ బోర్డు కాలనీ దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయం, ఆర్టీసీ డిపో వద్ద వేంకటేశ్వరస్వామి ఆలయం, పెద్ద శివాలయం తదితర ఆలయాలను భక్తులు దర్శించారు.

జేసీఐ రైజింగ్ సంస్థకు అవార్డుల పంట

పాలకొల్లు సెంట్రల్: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ జేసీఐ పాలకొల్లు రైజింగ్‌కు అవార్డులు దక్కాయని జేసీఐ అధ్యక్షురాలు డాక్టర్ కావలి మౌని సోమవారం తెలిపారు. ఇటీవల బెంగుళూరులో నిర్వహించిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో పట్టణ జేసీఐకి అవుట్ స్టాండింగ్ నేషనల్ అవార్డు, నేషనల్ ప్రెసిడెంట్ అవార్డు, అప్రిసియేషన్ అవార్డులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా జేసీఐ పస్ట్ లేడీ జోన్ చైర్మన్‌గా మీనా మణిదీప్తి, జోన్ డైరెక్టర్‌గా డాక్టర్ కావలి మౌని, జోన్ కోఆర్డినేటర్‌గా కారుమూరి ప్రదీప్ ఎంపికయ్యారు. 2024 జేసీఐ రైసింగ్ ప్రెసిడెంట్‌గా మామిడి కౌశిక్ ఎంపికయ్యారు. నూతనంగా ఎంపికైన సభ్యులను పలువురు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వంకధార వేణు, తరుణ్ సాయి, మనోజ్ విష్ణు, సోమయాజులు, సబిత, బిందూ, అనూష పాల్గొన్నారు.



అవార్డులతో జేసీఐ రైజింగ్ సభ్యులు

ఇంటి వద్దే రేషన్ బియ్యం

ఆకివీడు: రేషన్ వాహనాల్లో ఒకటో తేదీ ఉదయం నుంచే ఆయా ప్రాంతాలకు వెళ్లి లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. నూతన సంవత్సరంలో ఉదయాన్నే బియ్యం ఇంటికి రావడతో వారు ఆనందం వ్యక్తం చేశారు. రేషన్ వాహనాల వద్ద లబ్ధిదారులు క్యూ కట్టారు. కొన్ని చోట్ల సర్వర్ ఇబ్బందులతో కొంత ఆలస్యం అయినప్పటికీ సోమవారం మండలంలో అధిక శాతం మందికి బియ్యం సరఫరా చేశామని తహసీల్దార్ విజయలక్ష్మి చెప్పారు.



ఆకివీడు సంతపేటలో ఇంటివద్దే రేషన్ బియ్యం అందిస్తున్న దృశ్యం

నవుడూరులో అక్షింతల పంపిణీ

వీరవాసరం: అయోధ్య శ్రీరామ మందిర శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పంపిన అక్షితలు, రామ మందిరం ఫొటో, ఆహ్వాన పత్రం మండలంలోని నవుదూరు గ్రామంలో సోమవారం నుంచి పంపిణీ ప్రారంభమైంది. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కోడి నరసింహం, శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

కాళ్లకూరు వెంకన్న ఆలయానికి విరాళాలు

కాళ్ల: కాళ్ల మండలం కాళ్లకూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన భవనానికి పలువురు విరాళాలు అందించినట్లు దేవస్థానం ఈఓ మోకా అరుణ్ కుమార్ సోమవారం తెలిపారు. కాళ్లకూరుకు చెందిన యతిరాజు గోష్టి (మహిళా భక్త బృందం) శాశ్వత నిత్య అన్నదాన పథకానికి రూ.1 లక్ష, అన్నదాన భవనానికి రూ.50 వేలు అందించినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన దివంగత నంబూరి సత్యనారాయణ రాజు(రాజపాలెం) జ్ఞాపకార్థం వారి భార్య అన్నపూర్ణ, కుమారులు దుర్గ సత్యనారాయణ రాజు, సురేష్ రాజులు నిత్య అన్నదాన పథకానికి రూ.25 వేలు, అన్నదాన భవన నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందించినట్లు వివరించారు. దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి ప్రతిమతో సత్కరించామని తెలిపారు.



దేవస్థానం ఈఓ అరుణ్‌కుమార్‌కు విరాళం అందిస్తున్న దాతలు